అడ్డాకుల మండలం పొన్నకల్ జెడ్పీహెచ్ఎస్‌లో మండలస్థాయి క్రీడా పోటీలను గురువారం నిర్వహించారు. తిమ్మాయిపల్లి తండాకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబర్చి డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు. వీరికి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కప్ అందించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- మూసాపేట, సెప్టెంబర్ 26

ఉపాధ్యాయులకు సన్మానం

నారాయణపేట మండలం తిర్మలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం సన్మానించారు. కార్యక్రమంలో కోటకొండ జీహెచ్ఎం సునీత, హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.
- నారాయణపేట రూరల్, సెప్టెంబర్ 26

ఫ్లకార్డులతో నిరసన

ధన్వాడ మండల కేంద్రంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు పర్పాటు చేయాలని యువక మండలి ఆధ్వర్యంలో గురువారం సంత బజార్‌లో మహిళలతో కలిసి ఫ్లకార్డులతో నిరసన తెలిపారు. వారాంతపు సంతకు వచ్చే ప్రజలు, మహిళలు మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
- ధన్వాడ, సెప్టెంబర్ 26

రేవంత్ సర్కారుపై మహిళ ఆగ్రహం

- సోషల్ మీడియాలో వైరల్

ఆర్టీసీ బస్సులో సీటు మధ్యలో కూర్చొని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బోయ తిప్పమ్మ

ఊట్కూర్, సెప్టెంబర్ 26 : ఆచరణకు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రజలు ఎక్కడికక్కడ ఎండగడుతున్నారు. తాజాగా రేవంత్ రెడ్డి సర్కారు పనితీరుపై నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామానికి చెందిన బోయ తిప్పమ్మ ఆగ్రహం వ్యక్తం చేసింది. శుభ కార్యానికి ఆర్టీసీ బస్సులో వెళ్తూ ఏకంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏకి పారేసింది. 'కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఇస్తానన్న తులం బంగారం ఎక్కడుంది..? రుణమాఫీ డబ్బులు ఇవ్వడం లేదని..? బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొట్టినా తమను పట్టించుకోవడం లేదని..? తన తల్లి తీవ్ర అనారోగ్యంతో ఉన్నదని, తనకు ఏదైనా జరిగితే బ్యాంకర్లదే బాధ్యత.. అప్పట్లో బస్సుల్లో వేల రూపాయలు పెట్టి టిక్కెట్లు కొనుగోలు చేసే వారమని.. ఇప్పుడేమో ఉచిత ప్రయాణం పెట్టి.. బస్సులో కూర్చోవడానికి సీట్లు లేకపోతే మహిళలకు కుర్చీలు వేసి కూర్చోబెడుతున్నారు'.. అంటూ వ్యంగ్యంగా మాట్లాడింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ హాట్ టాపిక్‌గా మారింది.

గంట వేచి ఉన్నా ఎవరూ రాకపోవడంతో వెనుదిరుగుతున్న రోగులు

రోగుల రిటర్న్

- వైద్యం అందక వెనుదిరుగుతున్న వైనం

మాగనూరు, సెప్టెంబర్ 26 : ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో మాత్రం వైద్యులు, సిబ్బంది లేక రోగులు ప్రైవేట్ దవాఖానలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నది. మాగనూరు ప్రభుత్వ దవాఖానలో గురువారం వైద్య సిబ్బంది లేకపోవడంతో రోగులు చేసేది లేక వెనుతిరిగి వెళ్లాల్సి వచ్చింది. వర్కూర్, కొత్తపల్లి, కాందొడ్డి గ్రామాల నుంచి వివిధ రోగాలతో దవాఖానకు వచ్చిన వారికి వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేక నిరాశతో వెనుదిరిగారు. ఈ విషయమై డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మిని వివరణ కోరగా, దవాఖానలో సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పినా మారడం లేదని చెప్పారు. నోటీసులు జారీ చేస్తామన్నారు.

అన్యాయం చేస్తే సహించేది లేదు

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించి ఐదేండ్లలో పూర్తి చేస్తామని చెబుతున్నదని, గద్వాల జిల్లా గట్టులో 15-20 టీఎంసీల రిజర్వాయర్‌ను ప్రతిపాదించడం నడిగడ్డ ప్రజల కోసమా, లేక కర్ణాటకలోని రాయిచూర్ ప్రాంతం కోసమో చెప్పాలని పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవచారి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. గట్టు రిజర్వాయర్‌ను నింపడానికి జూరాల నుంచి స్వసంత్ర ఎత్తిపోతలను కూడా ప్రతిపాదించిందన్నారు. పాలమూర్-రంగారెడ్డి ఎత్తిపోతులను రెండు భాగాలుగా విభజించి కల్వకుర్తి లిఫ్టు నీటితో చంద్రసాగర్ నుంచి అమ్రాబాద్ ఎత్తిపోతలకు మళ్లించాలని చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాయిచూర్ ప్రాంత తాగునీటి కోసం భారీ రిజర్వాయర్ నిర్మించడం సమంజసమేనా అంటూ ప్రశ్నించారు. కర్ణాటకలోని తుంగభద్ర డ్యాం నుంచి తెలంగాణకు రావాల్సిన నీటిని ఆంధ్రా తరలించుకుపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఆర్డీఎస్ కట్టను ఆధునీకరించి రాయిచూర్ ప్రాంతంలోనే రిజర్వాయర్ నిర్మించాలన్నారు. గట్టు రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని, ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలను విరమించుకోవాలని కోరారు.

పరీక్షలపై శ్రద్ధ తీసుకోవాలి : ఏఎంవో

జడ్చర్ల, సెప్టెంబర్ 26: విద్యార్థులకు నిర్వహించే ప్రరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏఎంవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని గంగాపూర్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఏఎంవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నాస్ సర్వే ప్రాక్టిస్ పరీక్షా పేపర్లను చదివించారు.

ఎల్‌హెచ్‌పీఎస్ కార్యవర్గం ఏర్పాటు

నవాబ్‌పేట, సెప్టెంబర్ 26: ఎల్‌హెచ్‌పీఎస్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముడావత్ సంతోష్‌నాయక్‌ను మండలాధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడుగా ఖాట్రావత్ శంకర్‌నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా చందునాయక్, అసోసియేషన్ అధ్యక్షుడుగా అంబాదాస్‌నాయక్, ఉపాధ్యక్షులుగా రాంచందర్‌నాయక్, సంతోష్‌నాయక్ ఎన్నికయ్యారు.

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా జనార్దన్‌రెడ్డి

నారాయణపేట రూరల్, సెప్టెంబర్ 26 : పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా జనార్దన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని అంజనాగార్డెన్‌లో పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జనార్దన్‌రెడ్డిని జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వెంకట్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా తిరుపతి ఎన్నికయ్యారు.

సాంకేతికతను వినియోగించుకోవాలి

ఈ-మేనేజ్‌మెంట్‌పై వివరిస్తున్న ఎంఎస్ మూర్తి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 26 : ఎంఎస్ ఎక్సెల్ అడ్వాన్స్‌డ్ ఈ మేనేజ్‌మెంట్‌పై జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లోని సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త, ముఖ్య శిక్షకులుగా ఎన్ఐసీ డీఐవో ఎంఎస్ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ప్రభుత్వ శాఖల్లో డాక్యుమెంట్లు, దస్త్రాల నిర్వహణ, నివేదికల రూపకల్పన తదితర అంశాలపై వివరించారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఏడీ హన్మంతు మాట్లాడుతూ విద్యాశాఖ, పంచాయతీరాజ్, బీసీ వెల్ఫేర్, సోషల్‌వెల్ఫేర్, వ్యవసాయ, ఆర్ అండ్‌బీ, ఇరిగేషన్ అధికారులకు మూడు రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు.

రాచాలలో బస్సు ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

నందిపేటకు బస్సు నడపొద్దని విద్యార్థుల ధర్నా

మూసాపేట, సెప్టెంబర్ 26 : అడ్డాకుల మండలం రాచాలకు వెళ్లే ఆర్టీసీ బస్సు నందిపేటకు వెళ్లొద్దంటూ విద్యార్థులు, నేతాజీ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు గురువారం రాచాలలో బస్సును నిలిపివేసి ఆందోళన చేపట్టారు. రాచాల బస్సు నందిపేటకు వెళ్లడంతో అడ్డాకులకు వెళ్లే విద్యార్థులకు గంట వృథా అవుతున్నదన్నారు. గతంలో మాదిరిగా రాచాల నుంచి నేరుగా మహబూబ్‌నగర్‌కు బస్సు వెళ్లాలని ఆర్టీసీ డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. ఇందుకు ఆర్టీసీ డీఎం సానుకూలంగా స్పందించగా ఆందోళన విరమించారు.

వేతనాలు వెంటనే విడుదల చేయాలి

మక్తల్, సెప్టెంబర్ 26 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న అతిథి అధ్యాపకుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకుడు రామలింగం డిమాండ్ చేశారు. గురువారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మక్తల్ జూనియర్ కళాశాల తరగతి గదిలో పెచ్చులూడిన పైకప్పు

పెచ్చులుడుతున్నా పట్టించుకోరా?

మక్తల్, సెప్టెంబర్ 26 : మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనమంతా పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పృథ్వీరాజ్ అన్నారు. గురువారం మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కళాశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లారు. 25 ఏండ్ల కిందట నిర్మించిన కళాశాల భవనం గదుల పైకప్పు పెచ్చులూడి విద్యార్థులపై పడుతుందన్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని విద్యాభ్యాసం కొనసాగించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

బాలానగర్, సెప్టెంబర్ 26: ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తిరుపాజీ హెచ్చరించారు. గురువారం జాతీయ రహదారిపై బాలానగర్ మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పలు వాహనాలపై పెడింగ్‌లో ఉన్న ఈ-చాలాన్లు కట్టించారు. లైసెన్సులు లేని, హెల్మెట్ ధరించని, త్రిబుల్ రైడింగ్ వెళ్తున్న వాహనాలపై, పేపర్లు, నెంబరు ప్లేట్లు సక్రమంగా లేని పలు వాహనాలపై కేసులు నమోదు చేశారు.

వయోవృద్ధుల సమస్యలపై కమిటీ

దేవరకద్ర, సెప్టెంబర్ 26 : వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతర కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ తాసీల్దార్ దీపిక తెలిపారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సీనియర్ సిటిజన్ సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో కమిటీ చైర్మన్‌గా తాసీల్దార్, సభ్యులుగా ఎంపీడీవో, ప్రాథమిక వైద్యుడు, ఎస్సై, ఐకేపీ ఏపీఎం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా ఉంటారన్నారు. కార్యక్రమంలో వైద్యుడు శరత్‌చంద్ర, ఎస్సై నాగన్న తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో వైద్య శిబిరం

దేవరకద్ర, సెప్టెంబర్ 26 : మండలంలోని నాగారంలో గురువారం ప్రీతి ఫ్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణుడు చంద్రమోహన్ రోగులను పరీక్షించాడు. కార్యక్రమంలో వైదులు రూప, గణేశ్, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మాగనూరు, సెప్టెంబర్ 26 : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో రహ్మతుద్దీన్ సూచించారు. మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వడ్వాట్ పల్లె దవఖానను పరిశీలించారు.

కోయిల్‌సాగర్‌లో ఐదు గేట్లు ఓపెన్

దేవరకద్ర, సెప్టెంబర్ 26 : కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వ స్తుండడంతో ఐదు గేట్లు ఎత్తి 3,500 క్యూసెక్కులు ఊకచెట్టు వాగులోకి విడుదల చేశారు. బుధవారం రాత్రి మండలంలో 36.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

సహకార డెయిరీలకు సమాధి!

- హైదరాబాద్ పాలమార్కెట్‌పై ఆధిపత్యానికి హెరిటేజ్ యత్నం
- సర్కారు ప్రోత్సాహంతో ప్రాంతేతరుల పెట్టుబడులు
- శ్వేత విప్లవానికి బాటలు వేసిన కేసీఆర్ ప్రభుత్వం
- స్వరాష్ట్ర రైతుల పుట్టిముంచుతున్న రేవంత్ సర్కారు
- ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వ్యత్యాసం
- అదే ధరకు సేకరిస్తే రాష్ట్ర పాడి రైతుకు తీవ్రనష్టం

ఈ నెల 23న ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో రోడ్డుపై పాలను పారపోసి నిరసన తెలుపుతున్న పాడి రైతులు

కరీంనగర్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పాడి రైతు మెడపై ప్రాంతేతరుల కత్తి వేలాడుతున్నది. స్వరాష్ట్రంలో శ్వేత విప్లవానికి కేసీఆర్ ప్రభుత్వం బాటలు వేస్తే.. కాంగ్రెస్ సర్కారు కుట్రల కారణంగా విజయ డెయిరీతోపాటు మిగిలిన కో ఆపరేటివ్ డెయిరీల మనుగడ కూడా ప్రమాదంలో పడే అవకాశం కనిపిస్తున్నది. ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ రాష్ట్రంలో రూ.200 కోట్లకుపైగా పెట్టుబడితో శామీర్‌పేటలో డెయిరీతోపాటు ఐస్‌క్రీం తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపూర్ణంగా సహకరిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో పాలవిక్రయాల అతి పెద్ద మార్కెట్ హైదరాబాద్. ఇక్కడ రోజుకు 20 లక్షల నుంచి 22 లక్షల లీటర్లకుపైగా డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌కు అనుగుణంగా మార్కెట్‌ను అందిపుచ్చుకోవడంలో విజయ డెయిరీ లాంటివి కాస్త వెనుకబడగా..ఇపుడు ఆ మార్కెట్‌ను ప్రాంతేతర డెయిరీలు ఆక్రమిస్తున్నాయి. హెరిటేజ్, జెర్సీ, అమూల్, నందిని వంటి డెయిరీలు.. స్థానిక డెయిరీలకు మించి మార్కెట్‌లో విక్రయాలు చేస్తున్నాయి. ఒక్క హెరిటేజ్ వాళ్లే రోజుకు హైదరాబాద్‌లో 5 లక్షల లీటర్లకు పైగా పాల విక్రయాలు చేస్తున్నట్టు సదరు రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ సంస్థ పెట్టుబడులు పెట్టి హైదరాబాద్ మార్కెట్ మొత్తం శాసిస్తే రాష్ట్రంలోని విజయ డెయిరీతోపాటు కోఆపరేటివ్ డెయిరీలైన కరీంనగర్, ముల్కనూరు వంటి వాటి భవిష్యత్‌పై నీలినీడలు కమ్ముకునే ప్రమాదమున్నది.

రైతుల ఆదాయంపై దెబ్బ?

నిజానికి పాడి పరిశ్రమను ఆహ్వానించడం ఎవరూ తప్పుపట్టరు. కానీ సదరు పరిశ్రమతో రాష్ట్రంలోని పాడిరైతులకు వచ్చే ప్రమాదాలను పట్టించుకోకుండా రేవంత్ సర్కారు ముందుకెళ్తున్న తీరుపై విమర్శలొస్తున్నాయి. ఇప్పటికే హెరిటేజ్‌లాంటి సంస్థల దాటికి విజయ డెయిరీ కుదేలవుతుండగా.. ఇపుడు ఇతర కో-ఆపరేటివ్ డెయిరీలకూ ముప్పు పొంచిఉన్నది. దీనికి కారణం తెలంగాణతో పోలిస్తే ఆంధ్రాలో రైతులకు ఇచ్చే ఒక లీటర పాల ధరలో రూ.4 నుంచి రూ.7 వరకు వ్యత్యాసం ఉండడమే. ప్రస్తుతం 3 శాతం ఫ్యాట్ ఉన్న పాలను కరీంనగర్ డెయిరీ లీటర్‌కు రూ. 35.65కు కొనుగోలు చేస్తుండగా.. ఏపీలోని చిత్తూరులో రూ.31.50కు కొనుగోలు చేస్తున్నారు. 3.5 శాతం ఫ్యాట్ ఉన్న లీటర్‌పాలను చిత్తూరులో రూ.33కు కొనుగోలు చేస్తుండగా, కరీంనగర్ డెయిరీ రూ.40.25కు కొనుగోలు చేస్తున్నది. అంటే ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వరకు తేడా ఉన్నది. అక్కడ తక్కువ ధరకు కొనుగోలు చేసి.. రాష్ట్రంలోని డెయిరీల మార్కెట్‌ను దెబ్బతీసేందుకు సరికొత్త స్కీమ్ పెట్టి లేదా.. ధర తగ్గించి సదరు కంపెనీలు పాలు అమ్మే పరిస్థితులు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే పలు పాల కంపెనీలు ఈ తరహా మార్కెటింగ్‌కు పాల్పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రాంతేతర డెయిరీల పోటీని తట్టుకోవాలంటే రాష్ట్రంలోని కోఆపరేటివ్ డెయిరీలైన కరీంనగర్, ముల్కనూరు డెయిరీలు కూడా రైతుకు ఇచ్చే పాలసేకరణ ధరను తగ్గించాల్సి ఉంటుంది. పాల ధర తగ్గించకపోతే మార్కెట్ విక్రయాల్లో ఈ డెయిరీలు వెనుకబడిపోయే ప్రమాదమున్నది. తద్వారా డెయిరీలే మూతపడే ప్రమాదమున్నది. అదే జరిగితే కరీంనగర్, ముల్కనూరు డెయిరీ పరిధిలోనే దాదాపు 3 లక్షలకు పైగా పాడి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదమున్నది. ప్రాంతేతర డెయిరీల మార్కెట్‌కు దీటుగా పాలసేకరణ ధరలు తగ్గిస్తే రైతులకు గిట్టుబాటు కావన్నది నిపుణుల అభిప్రాయం. ఆంధ్రాలోని పాడిరైతులకు వచ్చే ఖర్చుతో పోల్చితే.. తెలంగాణలో వాతావారణం, ఇతర మార్పుల నేపథ్యంలో 25 శాతానికిపైగా అదనపు ఖర్చు వస్తుందని పాడిపరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి రైతాంగానికి సరిపడా రేటు గిట్టుబాటు అయ్యేందుకు కావాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టిపెటాలన్న అభిప్రాయాలు వ్యక్తవుతున్నాయి.

నవంబర్‌లో రిజిస్ట్రేషన్ బాదుడు!

- భారీగా పెరగనున్న చార్జీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ): నవంబర్ నుంచి సవరించిన చార్జీలను రిజిస్ట్రేషన్ చార్జీలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. వాస్తవానికి వ్యవసాయ, వ్యవసాయేతర, స్థిరాస్తుల రిజిస్ట్రేషన్‌కు కొత్త ధరలను ఆగస్టు 1 నుంచే అమలు చేయాలని భావించింది. ఈ మేరకు స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ జూన్‌లో షెడ్యూల్‌ను విడుదల చేసింది. అధికారులు జిల్లాల్లో అధ్యయనం చేసి ప్రభుత్వానికి జూలైలో నివేదిక ఇచ్చారు. ఈ నివేదికపై ప్రభుత్వం సంతృప్తి చెందలేదు. దీంతో ధరల సవరణ అధ్యయన బాధ్యతలను ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వే నంబర్ల వారీగా భూముల విలువను అధ్యయనం చేసి, ఎక్కడ పెంచేందుకు అవకాశం ఉన్నదో, ఎక్కడ తగ్గించాల్సి వస్తుందో, ఎంత మేర సవరించాలో సూచించాలని పేర్కొన్నది. ఈ మేరకు ప్రైవేట్ సంస్థ అధ్యయనం తుది దశకు చేరిందని రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు తెలిపాయి.

సగం చేపపిల్లలకు సర్కారు కోత

- తొలుత 85 కోట్ల పిల్లల పంపిణీకి ఏర్పాట్లు
- టెండర్ల సమయానికి 40కోట్లకే పరిమితి
- కాంగ్రెస్ ప్రభుత్వం నిధులవ్వకనే ఈ దుస్థితి
- నాలుగుసార్లు టెండర్లు పిలిచినా స్పందన కరువు
- బకాయిలపై ప్రశ్నించిన రైతులకు బెదిరింపులు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ): ఉచిత చేపపిల్లల పంపిణీలో ప్రభుత్వం కోత పెట్టింది. సగానికి సగం కోత పెట్టిన ప్రభుత్వం 50శాతం చేపపిల్లల్ని మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించింది. తొలుత 85 కోట్ల చేపపిల్లల పంపిణీకి ప్రణాళికలు రూపొందించిన మత్స్యశాఖ.. టెండర్ల సమయానికి 40 కోట్లకే పరిమితం చేసింది. చేపపిల్లల పంపిణీలో కోతకు ప్రభుత్వం తగినన్ని నిధులు ఇవ్వకపోవడమే కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న నిధులతో 40కోట్ల పంపిణీ చేస్తామని, ప్రభుత్వం నిధులిస్తే మిగిలిన సగం పంపిణీ చేస్తామని స్పష్టం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతియేట 80 కోట్ల చేపల పిల్లల్ని, మరో 10 కోట్ల రొయ్య పిల్లల్ని పంపిణీ చేసేంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదే చేపపిల్లల పంపిణీకి కోత పెట్టడంపై మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగుసార్లు టెండర్లు పిలిచినా...

ఈ ఏడాది చేపపిల్లల పంపిణీకి మత్స్యశాఖ ఆపసోపాలుపడుతున్నది. జూలై 9నుంచి నేటి వరకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉన్నది. రెండున్నర నెలల్లో నాలుగుసార్లు టెండర్లు పిలిచినా పంపిణీదారుల నుంచి స్పందన కరువైంది. గతేడాది బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఇవ్వకపోవడంతో పంపిణీదారులు ముందుకు రావడం లేదు. పాత బకాయిలు ఇస్తేనే టెండర్లలో పాల్గొంటామని పంపిణీదారులు చెబుతున్నారు. తొలుత పిలిచిన టెండర్‌లో ఒకే ఒక దరఖాస్తురాగా, రెండోసారికి 4దరఖాస్తులు వచ్చాయి. మూడోసారి 27వరకు దరఖాస్తులు వచ్చినట్టుగా తెలిసింది. ఇందులో కొంతమందికి వెరిఫికేషన్‌లో చేపల చెరువులు లేకపోవడంతో వారిని తిరస్కరించారు. ఇప్పుడు 19 జిల్లాలకు దరఖాస్తులు ఓకే కాగా 12 జిల్లాలకు మళ్లీ దరఖాస్తులు పిలిచారు. వీటి ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొన్నది.

బ్లాక్‌లిస్టులో పెడుతాం

చేపల పంపిణీ రైతులపై మత్స్యశాఖలోని అధికారులు బెదిరింపులకు దిగుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత పంపిణీదారు రైతులను పిలిపించిన అధికారులు.. వారం పది రోజుల్లో బకాయిలు ఇప్పిస్తామని హామీ ఇచ్చి టెండర్లలో పాల్గొన్నాల్సిందిగా కోరినట్టు ఓ పంపిణీదారు తెలిపారు. అధికారుల హామీతో టెండర్లలో పాల్గొన్నామని, పదిహేను రోజులు గడిచినా బకాయిల ఊసెత్తడంలేదని తెలిపారు. దీనిపై అధికారులను ఆరా తీస్తే.. బకాయిలు ఇచ్చే పరిస్థితిలేదని, టెండర్‌లో ఎంపికైన వాళ్లు అగ్రిమెంట్ చేసుకోవాలని ఆదేశించినట్టుగా తెలిసింది. రైతులు అగ్రిమెంట్‌కు నిరాకరించగా 'మీ బకాయిలు ఎలా వస్తాయో చూస్తాం. మీ డిపాజిట్ డబ్బులను బ్లాక్ చేస్తాం. మళ్లీ టెండర్లలో పాల్గొనకుండా బ్లాక్‌లిస్టులో పెడతాం' అంటూ బెదిరించినట్టుగా ఓ పంపిణీదారు ఆవేదనను వ్యక్తం చేశారు.

పంపిణీ ఇంకెప్పుడు ?

ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభంకావాల్సిన చేపల పంపిణీ ప్రక్రియ సెప్టెంబర్ పూర్తవుతున్నా టెండర్ దశలోనే ఉంది. పంపిణీ ఆలస్యమవుతుండడంతో ఏప్రిల్ వరకు చెరువులు, కుంటల్లో నీళ్లు తగ్గి చేపలు ఆశించిన స్థాయిలో పెరుగవని మత్స్యకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నాలుగైదేండ్లుగా పుష్కలమైన చేపలను విక్రయించి ఆర్థికంగా భరోసా దక్కిందని, ఇప్పుడు పంపిణీ ఆలస్యం అవుతుండడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా 50శాతం పంపిణీ నిర్ణయాన్ని విరమించుకొని 100శాతం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X@SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై వీక్షించవచ్చు.
టెండర్ ప్రకటన నెం.59 to 61 _DRM_W_HYB తేదీ: 24-09-2024
PUB/049/24
దిగువ తెలిపిన పనుల కొరకు డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 18-10-2024న 15.00 గం.ల వరకు ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1, టెండర్ నెం.: 59_DRM_W_ HYB, **పని పేరు:** 2 సంవత్సరాల (2024-26) కాలానికి ADEN/E-I/HYB & ADEN/E-II/ HBY అధికార పరిధిలో గ్రౌండ్ లెవల్ స్టోరేజ్ ట్యాంక్స్/ఓవర్‌హెడ్ ట్యాంక్స్/రూఫ్ ట్యాంక్స్ కలానుగత క్లీనింగ్. **సుమారు విలువ:** రూ.1,48,67,983, **బయానా:** రూ.2,24,300.

క్ర.సం.2, టెండర్ నెం.:60_DRM_W_ HYB, **పని పేరు:** SC-DHNE సెక్షన్: దూపాడు (DUU)-ట్రెయిన్ ఆపరేషన్స్ సులభతరం చేయుటకు మరియు గూడ్స్ ట్రాఫిక్ డీల్ చేయుటకు రెండు అదనపు లూప్ లైన్స్. **సుమారు విలువ:** రూ.99,40,881, **బయానా:** రూ.1,98,800.

క్ర.సం.3, టెండర్ నెం.: 61_DRM_W_ HYB, **పని పేరు:** SC-MUE సెక్షన్:1) SSE/ P.W/ MED సెక్షన్ పరిధిలో సెస్ రిపేర్. (2024-25 షార్ట్‌లిస్ట్ చేయబడిన సెస్ రిపేర్ వర్క్-86400Cum